


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499


చితక్కొట్టిన కోహ్లీ, పడిక్కల్ -గుజరాత్‌కు తప్పని ఓటమి




సంపుటి : 14 సంచిక : 115 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 25-04-2026 పేజీలు :12 వెల :03/-


## పేటీఎంకు ఆర్‌బీ ఐషాక్




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గట్టి షాకిచ్చింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ కింద ఇకపై కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గట్టి షాకిచ్చింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. రెగ్యులేషన్ యాక్ట్ కింద ఇకపై తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ఇప్పటికే గత కొంతకాలంగా ఈ బ్యాంక్‌పై ఆర్బీఐ కఠిన చర్యలు తీసుకుంటూ వస్తోన్న సంగతి తెలిసిందే. కొత్త కస్టమర్లను చేర్చుకోవడం, డిపాజిట్లు స్వీకరరించడం వంటి కార్యకలాపాలపై ముందుగానే నిషేధం విధించింది.

## గృహజ్యోతికు వేసవి షాక్



ఎండలు దంచికొడుతుండటంతో జిల్లాలో విద్యుత్ వినియోగం పెరిగింది. ఉదయం 8 గంటల నుంచే భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తుండటంతో వేడి, ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉపశమనం కోసం ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను వినియోగిస్తున్నారు. ఫలితంగా మీటర్లు గిర్రున తిరిగి 200 యూనిట్లు దాటడంతో గృహజ్యోతి పథకానికి అనర్హులుగా మారుతున్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం కాస్తా 250 నుంచి 300 యూనిట్లు దాటుతోంది.

# అధికారి అహంకారానికి కార్మికుడు బలి

- ●ఉన్నతాధికారి ఇంట్లో మృతుడు సురేష్ కు వేధింపులు
- ●కార్మికుడు సురేష్ మృతితో పోరాటాలకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు
- ●బాధితులు కార్మికుడు సురేష్ కుటుంబానికి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ న్యాయం చేసేనా..

**అమరావతి, ఏప్రిల్ 24 (పల్లె వెలుగు ):** దీనికి ఉదాహరణ గత పది సంవత్సరములుగా ఐదు మంది ఉన్నతాధికారుల వద్ద డ్రైవర్గా విధులు చేసిన వ్యక్తి ఈ ఉన్నతాధికారి వేధింపులను తట్టుకోలేక డ్రైవర్గా విధుల నుండి స్వయంగా పక్కకు తప్పుకోవడం ఈయన అహంకారానికి నిదర్శనం ప్రస్తుతం స్వామి దేవుడా అంటూ శానిటరీ విభాగంలో బతుకు జీవుడా అంటూ ట్రాక్టర్ ను నడుపుకుంటూ ఉండటం విశేషం. ఈ ఉన్నతాధికారి జులుమును చూసుకొని మరికొందరు ఆయా విభాగాలలో అధికారులు కార్మికులను నోటికి వచ్చినట్టు బూతులు తిట్టడం వేధించడంతో మున్సిపాలిటీలో గతంలో ఎప్పుడూ లేని విధంగా కార్మికులు ముగ్గురు

4 లో......



మున్సిపాలిటీలో గత ఎనిమిది నెలలు క్రితం ఉన్నత అధికారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మున్సిపాలిటీలో ఎన్నడూ జరగనంత సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి ఆది నుండి ఈ ఉన్నతాధికారికి అహంకారంతో సిబ్బందిని చిన్న చూపు చూడడం, విధుల పేరుతో దూషించటం వంటి సంఘటనలు కోకోల్లలుగా జరిగాయి కొందరు సిబ్బంది ఈ అధికారి సూటి పోటీ మాటలు తట్టుకోలేక ఆయా విధుల నుండి వెళ్లిపోయి స్వామి దేవుడా అని బయటపడడం జరిగింది. ఆత్మహత్యకు పాల్పడడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది.

## అమ్మో -క్యాన్సర్




ఉద్దానం కిడ్నీవ్యాధుల భయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జిల్లావాసులను మరో మహమ్మారి కమ్మేస్తోంది. పచ్చని పొలాలకు, స్వచ్ఛమైన గాలికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సిక్కోలులో సైలెంట్ కిల్లర్.. క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఉద్దానం కిడ్నీవ్యాధుల భయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జిల్లావాసులను మరో మహమ్మారి కమ్మేస్తోంది. పచ్చని పొలాలకు, స్వచ్ఛమైన గాలికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సిక్కోలులో సైలెంట్ కిల్లర్.. క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తోంది.మనం రోజూ తినే అన్నం, కూరగాయాలే ఇప్పుడు ప్రాణాలను హరిస్తున్నాయి. అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్న ప్రతి పది మందిలో ఒకరికి క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తుండటం వైద్య వర్గాలను సైతం నివ్వెరపరుస్తోంది.

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త



ఏపీలో కిల్లర్ పార్టీ దారుణాలకు తెగబడుతోందని.. వారి ఆగడాలు చెల్లనివ్వమని హెచ్చరించారు. జగన్ అండ్ కో రోడ్ల మీదకు వస్తారని, రెచ్చగొడతారని, రప్పా రప్పా అంటారని, చర్యలు తీసుకుంటే రాజకీయ కక్ష అంటారని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించి.. వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పంపకాల్లో విభేదాలు రావడంతో దస్తగిరి అనే వైసీపీ కార్యకర్తను చంపేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. వాళ్ల అనుచరులను వాళ్లే చంపుకుని నేరం తమపై నెట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. తన జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను తప్ప... నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదని.. ఇది తనకు కొత్తగా ఉందని తెలిపారు. జగన్ చెల్లెలు వైఎస్ సునీతారెడ్డి అడిగితే సైలెంట్‌గా బెదిరించారని ఆగ్రహించారు.ఆస్తి విషయంలో తల్లి, చెల్లిపై ఎవరైనా కోర్టుకు వెళ్తారా..? అని మండిపడ్డారు. వైసీపీ సోషల్ సైకోలతో తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని దుయ్యబట్టారు.

## భగ్గుమన్న సిక్కోలు



సూర్యుడు భగభగ మండుతున్నాడు. నిప్పుల కొలిమిలా జిల్లాలో ఎండలు దంచి కొడుతున్నాయి. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) జారీ చేసిన వాతావరణ నివేదిక ప్రకారం శు క్రవారం జిల్లా అంతటా ఎండల తీవ్రత విపరీతంగా పెరిగింది. జిల్లాలోని మొత్తం 30 మండలాలకుగాను 7 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచాయి. మరో 20 మండలాల్లో సాధారణ వడగాల్పులు వీచాయి. కొత్తూరు మండలంలో అత్యధికంగా 42.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. దీని తర్వాత బూర్జలో 42.1, మెళియాపుట్టి, పాతపట్నం, సారవకోట మండలాల్లో 42 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి మండలాల్లో 41.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఎండల తీవ్రత, మరోవైపు వడగాల్పులతో జిల్లావాసులు విలవిలలాడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. మధ్యాహ్నం పూట ప్రధాన కూడళ్లు, రహదారులన్నీ జనాలు లేక వెలవెలబోతున్నాయి.

## భర్తకు భార్యే సంరక్షకురాలు –స్పష్టం చేసిన హైకోర్టు

భారతీయ శాస్త్రాల్లో భార్యను అర్ధాంగిగా పరిగణిస్తారని, కోమాలో ఉన్న భర్తకు భార్యే చట్టబద్ధమైన సంరక్షకురాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. భర్త బ్యాంకు ఖాతా నిర్వహణకు భార్యను లీగల్ గార్డియన్‌గా గుర్తించింది. ఇంతకీ సంగతేంటంటే.. కడప జిల్లా మైదుకూరుకు చెందిన సుభాన్ సింగ్ ఆరోగ్య పరిస్థితి విషమించి కోమాలోకి వెళ్లాడు. అతడి బ్యాంకు ఖాతా నిర్వహణపై భార్య, ఇద్దరు పిల్లలు హైకోర్టును ఆశ్రయించారు. తమలో ఒకరిని సంరక్షకులుగా నియమించాలని కోరుతూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు తాజాగా విచారణ జరిపింది.సుభాన్ సింగ్ ఆస్తులు, బ్యాంకు ఖాతాల నిర్వహణకు సంరక్షకురాలిగా భార్య నాగమ్మను నియమించింది. భవిష్యత్తులో ఇలాంటి కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా తీర్పు ప్రతిని న్యాయశాఖ కార్యదర్శికి పంపాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది.



## జమా ఆతె ఇస్లామీ హింద్ జకాత్ నుండి నూతన త్రీ వీలర్ కు లక్షరూపాయలు వితరణ

**పేదవారిని తమ కాళ్ళపై నిలబెట్టడం లో జకాత్ ధ్యేయం సఫలీకృతం - సమద్.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

జమాఇతె ఇస్లామీయ హింద్ ప్రతి రమజాన్ లో జకాత్ వసూలు చేసి పేదవారు చిన్న వ్యాపారాలు చేసుకొని తమ కాళ్ళపై నిలబడే విధంగా సహాయపడుతుంది. ఈ నేపథ్యంలో అద్దె ఆటోలతో సతమతమౌతున్న సాజిద్ ఖాన్ అనే వ్యక్తికి మున్సిపల్ ఆఫీసువద్ద గల మహేంద్ర షోరూమ్ లో చార్జబుల్ నూతన ఆటోకు లక్షరూపాయలు అడ్వాన్స్ చెల్లించి ఆటో తాళం చెవి నంద్యాల జమాఅతె ఇస్లామీ హింద్ శాఖ అధ్యక్షులు సాజిద్ కు అప్పజెప్పారు. ఈ సందర్భంగా సమద్ మాట్లాడుతు భవిష్యత్తులో మిగతా పైకం సాజిద్ ఖాన్ చెల్లించి ఆటో ఓనర్ కావడమే కాకుండా తాను ఇతరులకు సహాయపడే విధంగా ఎదగాలని, అదే జకాత్ ధ్యేయమన్నారు. ధనవంతుల ధనం పేదవారికి చేర్చే బాధ్యత పవిత్రమైంది, దైవభీతితో అది నెరవేర్చాలన్నారు. ఎగ్ర్టా ఫిటింగులకు జనాబ్ షబ్బీర్ పదివేలు ఇచ్చారు. ఈ కార్యం సఫలీకృతం కావడానికి భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి సమద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఐహెచ్ కర్నూలు, నంద్యాల జిల్లా బాధ్యులు హాఫీజ్ షోయబ్ జమాన్, జనాబ్ షబ్బీర్ హుసేన్, ఖిద్మత్ సొసైటీ అధ్యక్షులు యూనూస్ పాల్గొన్నారు.

## నంద్యాల ఐఎంఏ, హైదరాబాద్ స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు

**సదస్సులో ప్రసంగించిన హైదరాబాద్ స్టార్ లివర్ సెంటర్ వైద్య నిపుణులు.**




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ స్టార్ హాస్పిటల్, స్టార్ లివర్ సెంటర్ సహకారంతో స్థానిక ప్రైవేట్ హోటల్ సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో జాతీయ ఐ.ఎం.ఎ. కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు. లివర్ వైద్యనిపుణులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఎలుకల మందు తాగిన వారిలో లివర్ పై ప్రభావం అంశంపై, లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ రఘురాం రెడ్డి లివర్ ఫెయిల్యూర్ లో లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆవశ్యకత గురించి, ఇంటర్వెషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ హార్ట్ ఫెయిల్యూర్ లో నూతన చికిత్స విధానాలు అంశంపై మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులకు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరఫున జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల ఐ.ఎం.ఎ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,స్టార్ ఆసుపత్రి ప్రతినిధి ఫక్రుద్దీన్,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# నంద్యాలలో తాగునీటి పరిస్థితిపై మంత్రి -కలెక్టర్ సమీక్ష







**నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.**

**కె సి కెనాల్ ఆధారిత ప్రాంతాల్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి.**

**నంద్యాల పట్టణ అభివృద్ధి క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోండి.**

**పట్టణ సుందరీకరణ పనులో వేగం పెంచండి.**

**స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంద్యాల ముందంజలో ఉండాలనే లక్ష్యం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణం (అర్బన్), రూరల్ మరియు గోస్పాడు మండలాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ సహా సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నంద్యాల నియోజకవర్గంలో తాగునీటి పరిస్థితిపై మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో నంద్యాల నియోజకవర్గంలోని అర్బన్, రూరల్ ప్రాంతాలు మరియు గోస్పాడు మండలంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా కే.సీ. కెనాల్‌పై ఆధారపడి ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాలో సమస్యలు ఉన్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీ సమన్వయం ఉంటే ఈ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించవచ్చని వారు తెలిపారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా మున్సిపల్ శాఖ అవసరమైన సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పట్టణాభివృద్ధి అంశంపై మంత్రి, కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలో అనియంత్రితంగా జరుగుతున్న నిర్మాణాలను నియంత్రించి, క్రమబద్ధమైన అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ సుందరీకరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, అలాగే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేసి పట్టణాన్ని శుభ్రతలో ముందంజలో నిలపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు, ఆర్డీఓ విశ్వనాథ్, తహసీల్దార్, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పాత్రికేయులందరికీ టిడ్కో గృహాలు -మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని అర్హత కలిగిన పాత్రికేయులందరికీ సొంత ఇంటి కల నెరవేరుస్తామని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మరియు నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . పట్టణంలోని అయ్యలూరు మరియు ఎస్.ఆర్.బి.సి ప్రాంతాల్లో నిర్మించిన టిడ్కో గృహాలను పాత్రికేయులకు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు .శుక్రవారం నంద్యాల మున్సిపాలిటీ నందు జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ విలేకరులతో మాట్లాడుతూ సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే పాత్రికేయుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలోనే పాత్రికేయుల గృహ వసతిపై ఇచ్చిన హామీ మేరకు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న టిడ్కో ఇళ్లను వారికి కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయ్యలూరు మరియు ఎస్.ఆర్.బి.సి కాలనీల్లో ఉన్న గృహాలు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు అర్హులైన ప్రతి పాత్రికేయునికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు . ఈ సువర్ణ అవకాశాన్ని పాత్రికేయులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఫరూక్ కోరారు. పాత్రికేయుల సమస్యల




పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని, నంద్యాల అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కొనియాడారు.

# ఆదోనిలో యథేచ్ఛగా కల్తీ కల్లు దందా

**అధికారుల నిర్లక్ష్యంపై ఏఐవైఎఫ్ ధర్నా.**

**తక్షణ చర్యలకు డిమాండ్**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో విచ్చలవిడిగా సాగుతున్న కల్తీ కల్లు అక్రమ వ్యాపారంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆదోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించి, అనంతరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, పట్టణ కార్యదర్శి టి. వీరేష్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల నుంచి కల్లును తెచ్చి, రహస్య ప్రదేశాల్లో నిల్వ చేసి, అందులో ప్రాణాంతక రసాయనాలు కలిపి మత్తు పెంచేలా




తయారు చేసి విక్రయిస్తున్నారు. ఈ కల్తీ కల్లు సేవించడం వల్ల ముఖ్యంగా కూలీలు, పేద ప్రజల కిడ్నీలు, కాలేయం దెబ్బతిని తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఇన్ని జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం శోచనీయం" అని విమర్శించారు. ఆదోని పట్టణం మరియు పరిసరాల్లో ప్రత్యేక దాడులు నిర్వహించి కల్తీ కల్లు తయారీ కేంద్రాలను గుర్తించి మూసివేయాలి. అక్రమ వ్యాపారులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ప్రజలకు కల్తీ



కల్లు వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కె. రమేష్, జి. అంజిత్ గౌడ్, కె. లింగప్ప, సిపిఐ మండల కార్యదర్శులు ఎల్లప్ప, సత్యనారాయణ, డిహెచ్‌పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి విజయ్ కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు పుష్ప రాజ్, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని మండలం మండగిరి గ్రామ పంచాయతీ పరిధిలో డి ఎల్ పి ఓ తిక్కమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందిని ఆమె అభినందించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు మాజీఎంపీపీ మురళి, శ్రీనివాస్ చౌదరి, ఆనిమి రెడ్డి, బీజేపీ నాయకులు విట్ట రమేష్ అయ్యా, మధుసూదన్ శర్మ, జనసేన నాయకులు ప్రకాష్, అలాగే టీడీపీ నాయకులు సోమిరెడ్డి, ఆటో రెడ్డి, నాగన్న, రామయ్య, మారెప్ప, భరత్, వీరేష్, రవి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఓ మనిషి అంతరాత్మ ప్రశాంతతే అసలైన ఆనందం

**పల్లె వెలుగు :**



మానవునికి అవసరాలు కోరికలు ఉంటాయి అవసరాలు పరిమితం కోరికలు అపరిమితం కోర్కెల సాధనకు పోటీ పడతాడు. ఇతరులతో పోల్చుకునికోరికల సాధనకు అడ్డదారులు తొక్కుతున్నాడు.తన దగ్గర ఉన్నవాటినివదిలేసి లేని దానికోసం పరిగెత్తుతున్నాడు.మానవుని జీవితం సుఖ దుఃఖాల మయంఆందోళనల అనందాల సంగమం ఉత్థాన పతనాలకు అలజడులకుఆహ్లాదాలకు హంగు పొంగులకు ఆటుపోట్లకు ఆలవాలం ఆనందం ఎక్కడో ఉండదుమన అంతరాత్మ సంతృప్తిలోనే ఆనందం ఉంటుంది.అదే మనకు పరమానందమైప్రకాశిస్తుంది.ఆనందం అంటే కేవలం నవ్వుకాదు కన్నీటి వెనుక దాగున్న ధైర్యం అది ఎక్కడో వెతికితే దొరకదు మనలోని లోపాలను ఒప్పు కున్నపుడు పుట్టే నిశ్శబ్దం పదవులు హోదాల వల్ల ఆనందం రాదు పది మందికి మేలుచేసినపుడు పొందేతృప్తియే ఆనందం స్వార్థపు సంకెళ్లు తెంచుకొనిసమాజ సేవే నీమార్గమైతే కలిగే ఉత్సాహం నిజమైన ఆనందం నీ మనసే ఒక మందిరం మనో ప్రశాంతతే నీ ఆనందంమనిషి కోరుకున్నది జరిగితే కలిగేది సంతోషంమనిషి మదిలోని ప్రశాంతతే అసలైన ఆనందం మనసు పులకరిస్తే ఆనందంత్యాగ గుణంతో వచ్చే తృప్తిలో ఆనందం దాగి వుంటుంది.ఆశలు తగ్గితే ఆనందం అహం వీడితే పరమానందం ఒత్తిడిని వదిలితే ఆత్మకు శాంతి నిన్నటి వ్యధలు మానినేటిని ప్రేమిస్తే కలిగేది అసలైన ఆనందం అంతరాత్మ ప్రశాంతత మీద ఇతరులకు చేసేమేలుమీద ఆనందం ఆధారపడి వుంటుంది.ఆనందం కోసం ఎక్కడో వెతుకాల్సిన పనిలేదుమన మనసులోనే సృష్టించుకోవాలి కోర్కెల కారాగారంలో బంధీవైతే దొరకదు ఆనందం స్వేచ్ఛా పక్షివై సకల జీవులను ప్రేమిస్తే దొరికేది ఆనందంజీవావరణ పర్యావరణ వ్యవస్థ ఉద్దీపనంతో ఉద్భవించేది.నిజమైన ఆనందంగతాన్ని స్మరిస్తూ కుమిలి పోవడంలో ఆనందం లేదులక్ష్యసాధనకురెట్టింపైనఉత్సాహంతో ముందుకు వెళ్లడం లోనే ఆనందం ఉంది.అసలైన ఆనందం నీలోఒక నిరంతరం ఊటలాఉబికివస్తుందినీఉన్నతిని నువ్వు గుర్తించిన క్షణంనీ లోపల వెలిగే జ్యోతే ఆనందంనీ గెలుపులో లోకం చప్పట్లు కొట్టినప్పుడు కాదు ఎవరు లేనివేల నీమనస్సాక్షి నిన్ను అభినందించినపుడు కలిగేది అసలైన ఆనందం నిస్వార్థత పరోపకారం ప్రగతిశీలత మానవీయత ఇతరులతో పోల్చుకోక పోవడం ఉన్న దానితో తృప్తి పడటంలోనే నిజమైన ఆనందం తొణికిసలాడుతుంది.తృప్తి కొరకు శాయశక్తుల ప్రయత్నించిన వ్యక్తే అందాన్ని సంతృప్తిని అనుభవిస్తాడు అన్న స్వామి వివేకానంద సూక్తిని యువత స్ఫూర్తిగా తీసుకొని ఆందోళనరహిత సమాజ స్థాపనకు ప్రభుత్వం పౌరసమాజం స్వచ్ఛందంగా ఉద్యమించాలి .నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ రచయిత కరీంనగర్.

# కూటమి పాలనలో 'అన్నదాత' విలవిల

**వ్యవసాయ వ్యతిరేక విధానాలే ఈ ప్రభుత్వ మార్కు! తాగునీరు లేక ఎండిపోతున్న గొంతులు.. అటకెక్కిన ఉపాధిహామీ**

**- వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ధ్వజం**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేసి, ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆస్పరిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి వల్ల సామాన్యులు, రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలపై ఈ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ పండించిన పంటలకు గత ఏడాది కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సురేందర్ రెడ్డి మండిపడ్డారు. ముఖ్యంగా వేరుశనగ, ఉల్లి, టమోటా పండించే రైతులు మార్కెట్‌లో సరైన ధర లేక విలవిల్లాడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అందించిన రైతు భరోసా, ఉచిత పంటల బీమా వంటి పథకాలను నిర్వీర్యం చేస్తూ, "అన్నదాత సుఖీభవ" అని కేవలం మాటలకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు.ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పరి మండలంలో పరిస్థితి మరీ ఘోరంగా ఉందని, ఫ్లోరైడ్ నీరు తాగి ప్రతి ఇంట్లోనూ ఎముకల వ్యాధులతో జనం



బాధపడుతున్నారని తెలిపారు, ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం మానేసి, ప్రతి గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పేద కూలీలకు ఆసరాగా నిలిచిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చిందని ఆరోపించారు. బకాయి ఉన్న వేతనాలు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. పనుల వద్ద ఎండ తీవ్రతకు తగిన సౌకర్యాలు లేక కూలీలు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు,విద్యుత్ ఛార్జీల పెంపు మరియు సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం రైతుల నడ్డి విరుస్తున్నాయని ఆయన విమర్శించారు, రైతులకు బాకీ ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందజేయాలి. ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి, ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన వేతనాలను వెంటనే చెల్లించి, పనుల వద్ద వసతులు కల్పించాలి, ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,ప్రభుత్వం తన ధోరణి మార్చుకోకపోతే, రైతుల మరియు ప్రజల పక్షాన నిలిచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సోటా పోటీగా మాన్యం భూముల వేలం పాటలు

**వేలం పాటల్లో పాల్గొన్న రైతులు**



**దొర్నిపాడు ఏప్రిల్ 24 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల గ్రామంలోని గౌరీ భోగేశ్వర స్వామి, లక్ష్మీ చెన్నకేశవ స్వామి,దేవస్థానం లకు చెందిన మాన్యం భూములను రైతులు పోటాపోటీగా వేలం పాటపాడి ఆలయానికి గతేడాది కంటే రూ.2.29 లక్షలు ఆదాయం తెచ్చారు. శ్రీ గౌరీ భోగేశ్వర, లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయాలకు చెందిన భూములను ఈఓ బాలచెంచన్న ఆధ్వర్యంలో శుక్రవారం వేలంపాట నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ గౌరీ భోగేశ్వర ఆలయానికి రూ.13.61. శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి ఆయల భూములకు రూ.10.80లక్షల కౌలుకు మాన్యం భూములను దక్కించుకున్నారు. గతేడాది రెండు ఆలయాలకు కలిసి రూ.22.12 లక్షలు రాగా ఈసారి రూ. 24.41లక్షలకు పాడినట్లు ఈఓ తెలిపారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన రైతులు, టిడిపి నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# గడివేముల, పాణ్యం, వివో ఏలకు మొబైల్స్ ఫోన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలో మండల మహిళా సమాఖ్య ఆఫీసు నందు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని పాణ్యం, మరియు గడివేముల మండలాలకు సంబంధించిన వెలుగు వివోఏలకు 69 మందికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వారి తరఫున గౌరవ పాణ్యం నియోజకవర్గం శాసన సభ్యురాలు అయినటువంటి శ్రీ గౌరు చరిత రెడ్డి మేడం వారి చేతుల మీదుగా వివోఏలకు ఫైజి మొబైల్స్ పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా గౌరవ పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీ గౌరు చరితారెడ్డి మేడం మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది అందులో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు టెక్నాలజీని ఉపయోగించడంలో ముందుంటారు కాబట్టి ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల్లో పనిచేస్తున్నటువంటి ,(విలేజ్ ఆర్గనైజ్ అసిస్టెంట్) వివో ఏ లకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని అటువంటి ఉద్దేశంతో 5జి మొబైల్స్ ని అందించడం జరిగింది కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలని పారిశ్రామికవేత్తలు వృధా తయారు చేయాలని అటువంటి ఉద్దేశం ఏదైతే ఉందో ఆ విధానంలో ప్రతి మహిళకు ఒక జీవనోపాధి ఉండేవిధంగా తయారు చేయాలని తెలియజేశారు.. అంతేకాకుండా మహిళల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది అనేటువంటి విషయాన్ని గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వైబి శ్రీధర్ రెడ్డి సార్ మాట్లాడుతూ. ఈ సంవత్సరం కొత్తగా వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళిక ద్వారా ప్రతి సంఘానికి కావలసినటువంటి రుణ మొత్తాన్ని ముందుగానే తయారుచేసుకొని తద్వారా వారి జీవనోపాదులు మెరపరుచుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాణ్యం మండల ఎంపీపీ . హుస్సేన్ బీ మేడం .తహసిల్దార్ ఎంపీడీవో సార్ ూచీ ఏపీఎం ప్రసాద్ మరియు మండల నాయకులు జయరాం రెడ్డి , మండల సమాఖ్య అధ్యక్షురాలు కామాక్షమ్మ ,, గడివేముల మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎల్లమ్మ , మరియు గౌరవ సలహాదారురాలు బత్తుల సుభద్రమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు.గడివేముల మండలానికి సంబంధించిన ఏపీఎం. ఏ .జ్యోతి ,,మరియు గడివేముల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు పాణ్యం మండల సీసీలు జి రఘురాం,, బి పుల్లన్న,, బి మేరీ, వై బాలస్వామి,, గడివేముల మండల సీసీలు ఎన్ చెన్నయ్య, చెన్నయ్య, మహబూబ్బి , వివో ఏలు పాల్గొన్నారు..

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆలూరు సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లం జయరాం బావమరిది కె ఎం పార్వతి బజ్జప్ప వారి కుమారుడు కె ఎం శివ మరియు వైష్ణవి వివాహానికి హాజరైన మన్వి దేవేంద్రప్ప నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు వివాహ మహోస్తానికి ఆలూరు మాజీ మార్కెట్ చైర్మన్ బెల్లం జయరాం, కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా సిరుగుప్ప మాజీ శాసన సభ్యులు సోమలింగప్ప, గజ్జహల్లి బజ్జన్న బిజెపి సీనియర్ నాయకులు అలబనూరు మల్లయ్య, మరియు కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదోని అభివృద్ధికి సహకరించండి



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణ అభివృద్ధికి సహకరించాలని వీరశైవ సంఘం సభ్యులు కోరారు. గురువారం పట్టణానికి చెందిన సిడి ఎమ్మే జాయిన్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ ను వీరశైవ సంఘం సభ్యులు మరియాని చెన్నబసప్ప నటరాజ్ స్వామి సంతోష్ స్వామి కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఆదోని పట్టణ జనాభా అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఫుట్ పాత్ ఏర్పాటు చేసి అదే విధంగా డివైడర్లు కూడా నిర్ణయించాలని అన్నారు. అదేవిధంగా ప్రధాన రహదారులను విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని డ్రైనేజీ సమస్యను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.**

నంద్యాల జిల్లా గడివేముల మండలం గ్రామ పంచాయతీ పరిధిలో శు క్రవారం నాడు సహకారం సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. పరిశుద్ధ కార్మికులకు పరిశుభ్రత గురించి బ్లౌజులు సోప్స్, అందజేయడం జరిగింది, అనంతరం స్థానిక అధికారులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అంకన్న ఉపాధి హామీ ఏపీవో, వెంకటరమణ, పరిశుద్ధ కార్మికులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 140వ మేడే కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి







**ఫర్టిలైజర్ హమాలీ కూలి రేట్లు పెంచాలి సిఐటియు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని పట్టణంలోని ఎన్ డీ ఆర్ ఫర్టిలైజర్ స్ గోడౌన్ హమాలీల సమావేశం బి రాజా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష కార్యదర్శు లు పిఎస్ గోపాల్ తిప్పన్న.మాట్లాడుతూ పంచవ్యాప్తంగా జరుగు కార్మికుల 140 మే డే ను జయప్రదం చేయండి. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నాయి అన్నారు. ఈ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం వల్ల హమాలీలకు మరియు వీరి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడేదని అన్నారు. పని సందర్భంలో ఏమైనా జరిగిన కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా ఇన్సూరెన్స్ పిఎఫ్ బోనస్ సౌకర్యాలు ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక హమాలీల కూలి రేట్ల అగ్రిమెంట్ గడువు పూర్తి అయింది. ఇప్పుడు పెరిగిన నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని యాజమాన్యం వారు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ నోటీసు ఎన్ డీ ఆర్ అవేఓజ్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హమాలీలు నాగరాజు గోవిందు భాష రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు రాజకీయ పార్టీలను, నాయకులను విడ్డూరంగా ఉంది







**బిజెపి నాయకులు వెల్లాల మధుసూదన్ శర్మ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

గత సోమవారం రోజన ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని ఎస్కేడీ కాలనీలో కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు సప్లై చేయడం జరిగిందనే విషయాన్ని ప్రత్యక్షంగాను పరోక్షముగాను(మీడియా మరియు సోషల్ మీడియా) ద్వారా బయటపెట్టడం జరిగిందని వెల్లాల మధుసూదన శర్మ తెలిపారు. మరుసటి రోజున కమీషనర్ వివరణ ఇచ్చినట్టుగా కొంతమంది రాజకీయ పార్టీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని, స్వచ్ఛమైన, ఫిల్టర్ చేసిన మంచినీటిని ఆదోని ప్రజలకు అందిస్తున్నామని మీడియా ఆదోని ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని మధుసూదన శర్మ విమర్శించారు. నేను మీడియా ద్వారా ప్రజల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుని వచ్చిన ఎస్కేడి కాలనీలో స్వచ్ఛమైన నీరు అందచేసి ఉంటే ఇప్పుడు ఈ పైపులైన్ రిపేరు పనులు ఎందుకు చేస్తున్నారని సాక్ష్యాధారాలతో ఫోటోలను మధుసూదన శర్మ మీడియాకు విడుదల చేశారు. కాబట్టి మున్సిపల్ కమిషనర్ గాని అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ప్రజలకు స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం పనులు, మెరుగైన విద్యుత్, మొదలైన వాటిని అందించాలే తప్ప రాజకీయాలు చేయకూడదని మధుసూదన శర్మ హితవు పలికారు. రాజకీయాలు మాట్లాడాలి, రాజకీయాలు చేయాలి అనుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలని కమీషనర్ గారికి సూటిగా సలహా ఇచ్చారు.

## అధికారి అహంకారానికి కార్మికుడి బలి

మొదటి పేజీ తరువాయి......

అయినా కానీ ఈ ఉన్నత అధికారి తన అహంకారాన్ని ఏమాత్రం తగ్గించుకో పోగా మరింత పదును పెట్టి కార్మికుడి సురేష్ మరణానికి కారణమైనట్లు మున్సిపాలిటీలో చర్చించుకుంటున్నారు మృతి చెందిన సురేష్ సుమారుగా 15 సంవత్సరాల నుండి మున్సిపాలిటీలో కాంటాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు ఇప్పటివరకు దాదాపు పది సంవత్సరాల నుండి 5 మంది ఉన్నతాధికారుల ఇంటి వద్ద విధులు నిర్వహించాడు కానీ ఈ ఉన్నత అధికారి టార్చర్ ను భరించలేనంటూ సాటి ఉద్యోగుల వద్ద గత కొద్ది నెలలుగా మొరపెట్టుకుంటున్నట్లు వారు బాధపడుతున్నారు అప్పుడే కార్మికులు సురేష్ కు తాము మద్దతు పలికి ఆ విధుల నుండి తప్పించి వేరే విభాగానికి మార్పించి ఉంటే ఇప్పుడు సురేష్ మృతి చెందే వాడు కాదంటూ వారు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు ఇప్పుడు కార్మికుడు సురేష్ మృతి చెందడంతో కుమార్తె కుమారుడు భార్య వారి కుటుంబం పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు మృతి చెందిన కార్మికుడు సురేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు కార్మిక సంఘాలు అందరం కలిసి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నారు ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఈ ఉన్నత అధికారిపై చర్యలు తీసుకుని మృతి చెందిన సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు. **సురేష్ కు ఆ గంటలో అసలు ఏం జరిగింది..** బుధవారం రాత్రి ఏడు గంటలకు యధావిధిగా ఇంటి వద్ద ఈ ఉన్నతాధికారి టార్చర్ ను ఎప్పుడు నాకు తగ్గుతుందో అని కుటుంబ సభ్యులతో బాధపడుతూ వెళ్లినట్లు సమాచారం ఏడున్నర గంటలకు కాంతి నగర్ లోని ఉన్నతాధికారి ఇంటికి చేరుకున్నాడు అనంతరం 9 గంటల నుండి కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తుంటే లిఫ్ట్ చేయడం లేదు ఆ తర్వాత మీ భర్త సురేష్ కింద పడిపోయాడు ఉదయానంద ఆసుపత్రిలో చేర్పించాము చెప్పారు హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్లడంతో ఆసుపత్రి సిబ్బంది మెదుడు లో రక్తస్రావం జరుగుతుంది వెంటనే డబ్బులు కట్టండి చికిత్స చేస్తాము అని చెప్పారు లేదంటే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళమని సూచించారు కుటుంబ సభ్యుల వద్ద చికిత్సకు డబ్బులు లేకపోవడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన చికిత్స కు అమీలియా హాస్పిటల్ కు తరలించిన ఫలితం లేక శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది అసలు బుధవారం రాత్రి 7:30 నుండి ఉదయానంద ఆసుపత్రి చేరుకునే సమయంలో ఉన్నతాధికారి ఇంట్లో ఏం జరిగింది అనేది మిస్టరీగా మారింది సురేష్ మృతి పై పోలీసులు లోతుగా విచారణ చేయవలసిన అవసరం ఉందని మున్సిపాలిటీ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

# పంచాయతీరాజ్ దినోత్సవం లో ప్రోత్సాహం కరువు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 24:**

పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అటు అధికారులకు, ఇటు ప్రజా ప్రతినిధులకు ప్రోత్సాహం కరువైంది. గ్రామీణ ప్రాంతాల నిర్ణయాధికారంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలక పాత్ర వహించాల్సి ఉంది. 1993లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన సందర్భంగా, గ్రామీణ స్థానిక సుపరిపాలన ను బలోపేతం చేయడానికి, వికేంద్రీకృత పాలన గుర్తించడానికి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పాటిస్తారు. 1992లో చేసిన రాజ్యాంగ సవరణ చట్టం 1993 ఏప్రిల్ 24 న అమలులోకి వచ్చింది. మొదటి పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని 2010 ఏప్రిల్ 24న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల సంక్షేమం అభివృద్ధి, గ్రామ స్వరాజ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పంచాయతీరాజ్ వ్యవస్థ పని చేయాల్సి ఉంది. ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామపంచాయతీలకు అవార్డులను అందజేసే



ప్రక్రియను కూడా చేపట్టాల్సి ఉంది. గ్రామ సభలను నిర్వహించి గ్రామాభివృద్ధి ప్రణాళికలపై చర్చించాల్సి ఉంది. ఇటువంటి ప్రణాళికలకు ప్రభుత్వం కానీ అధికారులు కానీ తిలోదకాలు ఇచ్చారు. గత ఐదేళ్ల కాలం నుండి ఉత్తమ పంచాయతీలకు అవార్డులు ప్రకటించిన దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గత ప్రభుత్వాల దారిలోనే పయనిస్తున్నాయి. అవార్డులు వస్తాయి, అవార్డులతో పాటు ప్రత్యేక నజరాన వస్తుంది. దీనివల్ల గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చని ఐదేళ్ల కాలంలో పనిచేసిన సర్పంచ్లందరూ ఎదురుచూసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం మొన్నటికి మొన్న తీరిపోవడంతో అవార్డుల ఎంపిక కూడా అటకెక్కినట్లుగా మారింది. వీరి స్థానంలో ప్రత్యేకంగా ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించినప్పటికీ, చాలామంది అధికారులకు పంచాయతీ వ్యవస్థపై అవగాహన లేకపోవడంతో వారు కూడా పంచాయతీ కార్యదర్శులపైనే ఆధార పడాల్సి వస్తూ ఉంది. శుక్రవారం నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవం బండి ఆత్మకూరు మండలంలో మొక్కుబడిగా సాగింది. కొన్ని పంచాయితీలలో హరిత రాయబారులను సన్మానించి కార్యక్రమాన్ని మమ అనే రీతిలో నిర్వహించారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గత ఏడాది పలువురు కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది మాత్రం ఆ ఊసే లేకపోవడం కొసమెరుపు.

# పెట్రోలు బంకుల్లో ముందస్తు బుకింగ్







**చీటీల ద్వారా పెట్రోల్ డీజిల్ పంపిణి.**

**బ్లాక్ మార్కెట్కు తరులుతున్న పెట్రోల్ డీజిల్.**

**ఉద్యోగులకు సామాన్యులకు అందని పెట్రోలు , డీజల్.**

**రుద్రవరం. పల్లె వెలుగు :**

ప్రభుత్వము పెట్రోల్ డీజిల్ కొరత లేదని చెబుతున్నప్పటికీ పెట్రోల్ డీజిల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు విక్రయించుకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం రుద్రవరంలో రెండు పెట్రోలు బంకులు ఉన్నాయి. ఈ బంకుల్లో పెట్రోలు డీజిల్ కొనుగోలు చేయాలంటే ముందస్తుగా నిర్వాహకుల దగ్గర డబ్బులు చెల్లించి బుకింగ్ చేసుకొని పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనల ప్రకారము పెట్రోల్ డీజిల్ బంకుల్లో ఎటువంటి ముందస్తు బుకింగ్ చేసుకోకుండా పెట్రోల్ డీజిల్ విక్రయించాల్సి ఉంది. నిర్వాహకులు మాత్రమే ఇష్టానుసారంగా పెట్రోల్ డీజిల్ విక్రయాలను జరుపుతూ ఉండడంతో సామాన్య ప్రజలకు పెట్రోల్ , డీజిల్ అందడం లేదు. ఎవరైతే ముందస్తుగా డబ్బులు చెల్లించి పెట్రోలు బంకుల యజమానుల దగ్గర బుకింగ్ చేసుకుంటారో వారికె డీజిల్ పెట్రోలు అందుతుంది. గత పది రోజుల నుంచి రుద్రవరం మండలంలో నరసాపురం, ఎల్లా వత్తుల, రుద్రవరం గ్రామాల్లో 5 పెట్రోల్ బంకులు ఉండగా 3 నుంచి 4 రోజుల దాకా పెట్రోలు బంకు లలో డీజిల్ పెట్రోలు లేదని మూత వేస్తున్నారు. దీంతో వినియోగదారులు బ్లాక్ మార్కెట్లో అధిక రేటు చెల్లించి పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేస్తున్నారు. బ్లాక్ మార్కెట్లో పెట్రోలు రూ 150, డీజల్ రూ 130 లకు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెట్రోలు బంకుల దగ్గర పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు. పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూస్తాం... తాసిల్దార్ నాగ వీణ. రుద్రవరం మండలంలో పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా వినియోగదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ నాగవీణ తెలిపారు. పెట్రోల్ బంకుల్లో ముందస్తు డబ్బులు చెల్లించి క్యాన్లకు డీజిల్ పెట్రోలు పట్టకుండా చర్యలు తీసుకుంటాం. ఎవరైనా బ్లాక్ మార్కెట్లో పెట్రోల్ డీజిల్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెట్రోల్ డీజిల్ స్టాకు పెట్టి అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. కొన్ని పెట్రోల్ బంకుల్లో పంట పొలాల్లో రైతులు వరి పంట కోత మిషన్ కోసం డీజల్ క్యాన్ లలో తీసుకొని వెళ్తున్నారని పెట్రోల్ బంకు నిర్వాహకులు చెబుతున్నారన్నారు. పెట్రోల్ డీజిల్ క్యాన్లలో నింపకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రత పై అవగాహన






**"మీ రక్షణ మా బాధ్యత:**

**కొనసాగుతున్న అవగాహన కార్యక్రమాలు.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మహిళల పై నేరా ల నివారణ కు అవగాహన కల్పిం చేందుకు " మీ రక్షణ - మాభాద్యత పేరుతో శుక్రవారం ఉదయం కర్నూ లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహ కళ్యా ణ మండపం లో అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఇంచార్జ్ కర్నూలు డిఎస్పీ మరియు మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు గారు, కర్నూలు వన్ టౌన్ సీఐ మారుతి శంకర్ హాజరై మహిళల,చిన్నారుల భద్రతపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భం గా డిఎస్పీ ఉపేంద్రబాబు మాట్లా డుతూ ్రాజూా చట్టం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు తదిత ర అంశాలపై వివరంగా తెలియ జేశారు. పిల్లల పట్ల తల్లి పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు మంచితనం, నమ్మకం, లేదా బం ధుత్వాల ముసుగులో మహిళలపై నేరాలు జరిగే అవకాశాలుంటాయ న్నారు. ముఖ్యంగా మహిళలు మ రియు చిన్నారుల భద్రతకు సంబం ధించిన జాగ్రత్తలు, నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరాన్ని వివరిం చారు. కర్నూలు ఒకటవ పట్టణ సిఐ మారుతి శంకర్ గారు మాట్లా డుతూ నేరాల నివారణకు తీసు కోవలసిన జాగ్రత్తలు, ఫిర్యాదు చేసే విధానం గురించి



వివరించా రు. ఏవైనా సమస్యలుంటే శక్తియా ప్ వినియోగించాలన్నారు.డయల్ 112,1098 చైల్డ్ లైన్,1091 మహి ళా హెల్ప్ లైన్ నంబర్లకు తెలియజే యాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# రైతులకు డీజిల్ కష్టాలు వాహనదారులకు పెట్రోల్ కష్టాలు



**దొర్నిపాడు ఏప్రిల్ 24 పల్లె వెలుగు న్యూస్**

రైతే రాజు అంటారు కానీ రైతుకు అన్నీ కష్టాలే విత్తనాలు విత్తింది మొదలు పంట ఇంటికి వచ్చేంతవరకు ఎదురుచూసేది రైతన్నలే అలాంటి రైతులకు డీజిల్ కష్టాలు తప్పడం లేదు రైతులు ఎండాకాలం దుక్కులు చేసుకోవాలన్న వివిధ చేధ్యాలు చేసుకోవాలన్న ట్రాక్టర్లకు డీజిల్ అవసరం ఇదే అదనుగా చూసుకొని డీజిల్ కొరతరావడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో సేద్యాలు చేసుకోలేక తొలకరి చినుకులు పడిన భూమి తల్లిని చూస్తూ ఉండిపోతున్నారు, డీజిల్ కొరత ఉందా లేక కొరతను డీజిల్ పెట్రోల్ బంకు యజమానులు సృష్టిస్తున్నారా ,అనే సందేహంలో రైతులు వాహనదారులు ఉన్నారు మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో రెండు డీజిల్ బంకులు ఉన్న డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడింది తీరా డీజిల్ వచ్చిన పెట్రోల్ బంకులపంపులు పనిచేయడం లేదని యాజమాన్యం చెప్పడంతో ఇటు రైతులు అటు వాహనదారులు వందల సంఖ్యలో బంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకొని రైతులకు మేలు జరిగేల పోలీసులను ఏర్పాటు చేసి అందరికీ డీజీలు పెట్రోల్ అందే విధంగా చూడాలని రైతులు వాహనాలను కోరుతున్నారు.

# రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలి

**రుద్రవరం. పల్లె వెలుగు :**



రైతులు రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని యాగంటి పల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రమణయ్య, బాలరాజు, ఉద్యాన శాస్త్రవేత్త ఆదినారాయణ పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. శుక్రవారం రుద్రవరంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో యాగంటి పల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమగ్ర ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వేసవిలో మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించుకున్నట్లైతే రసాయన ఎరువులమీద ఖర్చు తగ్గించవచ్చు అన్నారు.సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల భూసారం పెరిగి, నేల ఉత్పాధక శక్తితో పాటు రసాయనిక ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందన్నారు. తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చు అన్నారు.పంట వ్యర్థాలను, పచ్చిరొట్ట ఎరువులను భూమిలో కలియ ధున్నటం వల్ల నేలలో సేంద్రీయ కర్బనము పెరిగి నేల బౌతిక, రసాయనిక మరియు జీవసంబంద లక్షణాలు మెరుగుపడతాయన్నారు. పంటకు కావలసిన అన్నీ పోషకాలను అందించుటకు సేంద్రీయ ఎరువులైన పశువుల ఎరువు, పిండి ఎరువులు, వర్మి కొంపోస్ట్ , పచ్చి రొట్ట ఎరువులు మొ.లగునవి వాడకం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడి, పంట దిగుబడి పెరగడమే గాక ఆదిక నికర ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం కృషి విజ్ఞాన కేంద్రం ఇంచార్జ్ నరేష్ రైతులు పాల్గొన్నారు.

# ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసిన విద్యార్థి నేతలు అభివృద్ధిపై చర్చ

**బద్వేల్, ఏప్రిల్ 24 ( పల్లె వెలుగు)**



బద్వేల్ పర్యటనలో భాగంగా వైయస్ అవినాష్ రెడ్డిను కడప జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు చాపాటి సాయి నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, విద్యార్థులకు సంబంధించిన అంశాలు మరియు ప్రాంత అభివృద్ధి పనులపై చర్చించారు. బద్వేల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ భేటీ ద్వారా ప్రాంత అభివృద్ధికి సహకారం మరింత పెరుగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈనెల 26న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు విజయవంతం చేయండి





**రుద్రవరం. పల్లె వెలుగు :**

ఈనెల 26వ తేదీ ఆదివారం నాడుశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ఏదుల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం 14 వ ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. కావున గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎల్లమ్మకు ఘనంగా పూజలు



**రుద్రవరం. పల్లె వెలుగు:**

మండల కేంద్రమైన రుద్రవరంలో శుక్రవారం ఎల్లమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. పెద్దమ్మ దేవర నిర్వహణ అనంతరం ఎల్లమ్మకు పూజా కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగా గ్రామ పెద్దలు గ్రామ ఆయకట్లు గ్రామంలో దున్నపోతును ఊరేగించగా గ్రామస్తులు పూజలు నిర్వహించారు. గ్రామ సమీపంలో కొలువైన ఎల్లమ్మకు దున్నపోతును సమర్పించి తమ గ్రామాన్ని పాడి పంటలతో చల్లగా ఉండేలా గ్రామస్తులంతా సుఖశాంతులతో జీవించేలా దీవించమ్మా అంటూ ఎల్లమ్మ తల్లికి విశేష పూజలు అందించారు. ఈ పూజ కార్యక్రమాలలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## వేసవికాలంలో పిల్లలను కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లనీయవద్దు

**వేసవి కాలంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.**



**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ వేసవికాలపు సెల వులు ప్రారంభమైన నేపథ్యంలో చిన్నపిల్లలు ఈత కోసం కాల్వలు, కుంటలు, చెరు వులు, నదుల వద్ద కు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నా య ని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్ర త్తగా ఉండాలని కర్నూలు ఎస్పీ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపా రు. ప్రత్యే కంగా గ్రామాలు, పల్లె ల్లో మరియు పట్ట ణ శివారు ప్రాంతాల్లో ఉన్న కాల్వలు, కల్వర్టులు, చెరువు లు మరియు నదులలో అకస్మాత్తు గా జారిపడే ప్రమాదం ఉండటం వ ల్ల చిన్నపిల్లలు ప్రాణాపాయ పరిస్థి తుల్లో పడుతున్న ఘటనలు ప్రతి సంవత్సరం చోటు చేసుకుంటు న్నాయన్నారు. కర్నూలు ఎస్పీ పిల్లల తల్లిదండ్రులకు పలు సూచ నలు చేశారు. చిన్నపిల్లలను ఒంట రిగా బయటకు వెళ్లనీయవద్దు. కా ల్వలు, కుంటలు, చెరువులు, నదు ల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షిం చాలి. ఈత రాని పిల్ల లు నీటి కుంటల దగ్గరికి వెళ్లకుండా ఖచ్చితంగా నియం త్రించాలి. లోతై న ప్రాంతాలను గుర్తించి పిల్లలు వె ళ్లకుండా జాగ్రత్తలు తీసుకో వాలి. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 కు గాని సమాచారం ఇవ్వాలి. వేసవికాలంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకో వాలని జిల్లా ఎస్పీ మరోసారి విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ నాయకులకు తొత్తులుగా మున్సిపల్ అధికారులు





**అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి నాయకులను పిలవకుండా వైసీపీ వారిని ఎలా పిలుస్తారు . అధికారుల తీరుపై టిడిపి పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప ఘాటు విమర్శలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కానీ, మున్సిపల్ అధికారులు మాత్రం ఇంకా పాత వాసనలు వదులుకోకుండా, వైసీపీ నేతలకు కొమ్ముకాస్తున్నారు. కూటమి నాయకులకు కనీస ప్రాధాన్యం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం ఏంటని?“ ఆయన ప్రశ్నించారు. అధికారుల తీరు ‘అతి‘గా ఉందని, ఇది ఇలాగే కొనసాగితే సహించేది లేదని హెచ్చరించారు.పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ సమస్యలపై ఏది “ప్రజల దగ్గర నుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేయడంలో ఉన్న ఉత్సాహం,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎందుకు కనిపించడం లేదు?“ అని తిమ్మప్ప నిలదీశారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ, ప్రజల గోడును గాలికి వదిలేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈనెల 30న ఎస్ పి వై ఇండస్ట్రీస్ లిమిటెడ్ నందు ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



**డి ఆర్ ఓ రాము నాయక్.**




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఈనెల 30 వ తేదీన నంద్యాల పట్టణంలోని ఎస్ పి వై ఇండస్ట్రీస్ లిమిటెడ్ నందు ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ సచివాలయం నుంచి డిజాస్టర్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రకర్ జైన్, ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డిఆర్ఓ రాము నాయక్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాల వల్ల అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వాటిని ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలకు సంబంధించి ఈనెల 30 వ తేదీన నంద్యాల పట్టణంలోని ఎస్ పి వై ఇండస్ట్రీస్ లిమిటెడ్ నందు మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భారీ వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది హాజరై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## నంద్యాలలో ఇంధన సరఫరాపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష







**పెట్రోల్, డీజిల్ కొరతపై తక్షణ చర్యలకు ఆదేశాలు.**
**వ్యవసాయ అవసరాలకు డీజిల్ సరఫరాకు ప్రాధాన్యత.**
**బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన హెచ్చరికలు.**
**పెట్రోల్ బంకుల వద్ద శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి.**
**ఇంధన సంస్థలతో సమన్వయం - కొరత నివారణకు చర్యలు. జిల్లాలో 199 పెట్రోల్ బంకులు - సరఫరా పర్యవేక్షణ కట్టుదిట్టం. ఎక్కడా ఇంధన కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం: కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో, గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన పెట్రోల్, డీజిల్ సరఫరా అంతరాయంపై జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఇంధన కొరత సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధతో తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు పెట్రోల్ బంక్ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు, ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో ఇంధన డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా జరగడం లేదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొత్తం 199 పెట్రోల్ బంకులు ఉన్నాయని తెలియజేస్తూ, జిల్లాకు అవసరమైన ఇంధన నిల్వలను సమకూర్చేందుకు ఉన్నతాధికారులతో సమన్వయం కొనసాగిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడా పెట్రోల్ లేదా డీజిల్ కొరత లేకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో సుమారు 40 శాతం పనులు ఇంకా మిగిలి ఉన్నాయని, రైతులు మరియు వ్యవసాయ యంత్రాలకు అవసరమైన డీజిల్ సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఇంధనాన్ని నిల్వ ఉంచి బ్లాక్ మార్కెటింగ్ చేయడం, లేదా సాధారణ వినియోగదారులకు ఇవ్వకుండా ఇతర అవసరాలకు మళ్లించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పెట్రోల్ బంక్ యజమానులకు హెచ్చరించారు.జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ పెట్రోల్ బంకుల వద్ద ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారులు రవిబాబు, హెచ్పిసిఎల్, బి పి సి ఎల్, ఐ ఓ సి ఎల్ మరియు నయారా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నంద్యాలలో 'దళిత క్రైస్తవుల గర్జన' పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 'చలో నంద్యాల – దళిత, క్రైస్తవుల గర్జన' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వచ్చే మే 09, 2026 (శనివారం) ఉదయం 9:00 గంటలకు నంద్యాలలోని దేవనగర్, ఎస్.పి.జి గ్రౌండ్స్ నందు గల రైడర్ మెమోరియల్ హాల్‌లో ఈ భారీ బహిరంగ సభ జరగనుందని తెలిపారు. దళిత క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, రాజ్ మహేంద్ర, కార్యక్రమ కన్వీనర్లు యనమల రాజ్‌కుమార్, వెల్పుల విజయ్‌కుమార్, టిడిపి నాయకులు జార్జ్ ఇమ్మాన్యుయేల్, సౌభాగ్య, సురేష్ మరియు వివిధ దళిత, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ గర్జన సభకు దళిత క్రైస్తవ సోదర సోదరీమణులు, మేధావులు, రాజకీయ నాయకులు, యువత మరియు ప్రజా సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సభకు విచ్చేసే వారందరికీ భోజన వసతి కల్పించబడుతుందని వారు తెలియజేశారు.

# జిల్లాలో 73 మంది పోలీసులకు బదిలీ



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలో పోలీస్ శాఖ సాధారణ బదిలీలలో భాగంగా 73 మంది సివిల్ పోలీసు సిబ్బందికి స్థానచలనం కల్పించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ ప్రక్రియ జరిగింది. ఒకే స్టేషన్‌లో ఐదేళ్లకు పైగా పనిచేసిన సిబ్బందిని గుర్తించి బదిలీలు చేపట్టారు. ఇందులో 4 మంది ఏఎస్సైలు, 4 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 65 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. రిక్వెస్ట్ మేరకు 8 మందికి ప్రత్యేకంగా బదిలీలు మంజూరు చేశారు. పారదర్శకంగా, సిఫార్సులకు తావులేకుండా ఖాళీల ఆధారంగా పోస్టింగులు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. సిబ్బంది వ్యక్తిగత సమస్యలు, పిల్లల చదువులు, అనారోగ్య అంశాలను పరిగణనలోకి తీసుకుని బదిలీలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా, సూర్యమౌళి, డీపీఓ సూపరింటెండెంట్ ఖాదర్ వలి పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రారంభించిన నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.



చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న సత్య సాయి ఇంగ్లీష్ మీడియం లో 13 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేరువేరుగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుముడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలలో పాల్గొనడం వలన వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని,క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం అలబడుతుందని , తద్వారా చిన్న విషయాలకు కృంగి పోకుండా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలలో క్రమం తప్పని నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన వారు మార్కాపురం జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ తేదీలను ప్రకటించిందని, తదనుగుణంగా జిల్లా జట్టు ఎంపిక కోసం జిల్లా స్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ రెడ్డి,నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత,150 మంది క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు, చెస్ కోచ్ లు పాల్గొన్నారు.

# డోర్ డెలివరీ అనంత బాబు కు జగన్ రెడ్డి వత్తాసు పలకడం సిగ్గుచేటు

సమతా సైనిక్ దళ్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 24

దళితులు అంటే ఎందుకు అంత చులకన దళితుల ప్రాణాలు అంటే లెక్కలేదా జగన్ రెడ్డి – రంగయ్య జగన్ రెడ్డి ఇంట్లో దాచిపెట్టిన అనంతబాబు ని చట్టానికి అప్పగించకపోతే వైసీపీ కేంద్ర కార్యాలయం ముట్టడిస్తాం దేశ వ్యాప్తంగా ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ దళితుడు సుబ్రహ్మణ్యం ని చంపి డోర్ డెలివరీ చేసిన సంచలన విషయం అందరికి తెలిసిన విషయమే కానీ చట్టం ఈ కేసును కూటమి ప్రభుత్వం వచ్చాక ఛాలెంజ్ గా తీసుకోని విచారణ లో నిజానిజాలు వెలికి తీయడం తో తన భార్యను సైతం చార్జ్‌షీట్ లో చేర్చడం ఆమె ముందస్తు బెయిల్ కి వెళ్లడం సాక్షులను బెదిరింపులు పాల్పడం తో మరో కేసు కావడం పోలీసులు బెయిల్ రద్దు అయ్యేలా గట్టిగ ప్రయత్నాలు చేయడం అనంతబాబు కి ఉచ్చు బిగుస్తుండటం తో వైసీపీ అధినేత జగన్ రెడ్డి చొరవతో కేసు ను నిరుగార్చే విధానం నిందితులను తప్పించేందుకు ప్రయత్నాలు చేయడం రాష్ట్ర ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన దుర్మార్గుడు అనంతబాబు ని వెంట తిప్పుకుంటూ దళితుల ఆత్మగౌరవన్ని దెబ్బతిసాడని సమతా సైనిక్ దళ్ రంగయ్య ఘాటుగా స్పందించారు. ఒక పార్టీ కి అధినేతవై దళితుల మీద కక్ష కట్టిన జగన్ రెడ్డి పార్టీకి గట్టిగ బుద్ది చెబుతాం అని రంగయ్య హెచ్చరించారు. దళితుల ను టార్గెట్ గా సాగిన గత పాలనలో ఎంతోమంది దళితుల ప్రాణాలను జగన్ రెడ్డి పొట్టన పెట్టుకున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు రోజుల నుండి దళితుల ను రెచ్చగొడుతూ అనంతబాబు ని పట్టుకోలేరు అని జగన్ రెడ్డి ఇంట్లో దాచారని సోషల్ మీడియా వేదికగా మెసేజ్ చక్కర్లు కొడుతోంది. పరారి లో ఉన్న అనంతబాబు ని జగన్ రెడ్డి ఇంట్లో నిజం గా దాచిన మాట వాస్తవం అయితే జగన్ రెడ్డి అనంతబాబు ని పోలీస్ లకు అప్పగించకపోతే సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మా సైనికులతో తాడేపల్లి ప్యాలస్ ను ముట్టడి చేస్తాం అని రంగయ్య హెచ్చరించారు.మీ పాదయాత్రలో అడుగు అడుగునా దళితుల కు సమాధానం చెప్పకుండా మిమ్మల్ని వదిలే ప్రశక్తే లేదని అయన ఘాటుగా స్పందించారు. ఏ మాత్రం దళితుల పై గౌరవం ఉన్న అనంతబాబుని చట్టరీత్యా చర్యలకు సహకరించేలా చూడాలని లేదా పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అయన కోరారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి

సమ్మె నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నర్సంపేట ఘటనపై ఆవేదన

ఏఐసిటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు మరిపెల్లి మొగిలి

కేసముద్రం, ఏప్రిల్ 24



రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారి డిమాండ్లను పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) అనుబంధ కార్మిక సంఘం ఏఐసిటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. శుక్రవారం కేసముద్రంలో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పట్టించుకోకపోవడం వల్లే సమ్మెకు దారితీసిందని పేర్కొన్నారు. నర్సంపేటలో ఒక ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన బాధాకరమని, ఇది కార్మికుల మానసిక ఒత్తిడికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే పే స్కేలు వర్తింప చేస్తామని ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. వేతన సవరణలు, ఉద్యోగ భద్రత, పెండింగ్ బకాయిల చెల్లింపులు వంటి అంశాలు అత్యవసరంగా పరిష్కరించాల్సినవని తెలిపారు. కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి సామరస్యపూర్వకంగా సమస్యలను పరిష్కరించాలని మొగిలి సూచించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళనలు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆర్టీసీ సేవలు ప్రజలకు అత్యంత కీలకమైనవని, ఆర్టీసీ సజావుగా నడవడం కోసం కార్మికుల సంక్షేమం ముఖ్యమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఆమోదిస్తే సమ్మెను విరమించేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేలు పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ

బద్వేల్, ఏప్రిల్ 24 (పల్లె వెలుగు)



వైయస్సార్ జిల్లా బద్వేలు పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తూ రాజ్యాంగబద్ధ హక్కులను వినియోగించుకుంటున్నాడంటే అది అంబేద్కర్ దూరదృష్టి ఫలితమని తెలిపారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమం మొత్తం అంబేద్కర్ జయజయధ్వానాలతో, ప్రజల ఉత్సాహంతో ఎంతో వైభవంగా కొనసాగింది.

## ప్యాపిలిలో సోమవారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరం: ప్రముఖ గుండె వైద్య నిపుణులచే ఉచిత పరీక్షలు




పల్లె వెలుగు - ప్యాపిలి

ప్యాపిలి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని చేరువ చేసేందుకు అపోలో ఫార్మసీ, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం భారీ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. "ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే మా లక్ష్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ వీడీదీూ, వీణ, ఐవీ స్వయంగా పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు అందజేస్తారు. ఈసీజీ, 2ఐ ఎకో, బి పి,షుగర్ లెవల్స్ అంతేకాకుండా, అపోలో ఉత్పత్తుల ప్రదర్శన విక్రయం కూడా ఇక్కడ అందుబాటులో ఉంటుంది. అపోలో సర్కిల్ వినియోగదారులకు మందుల కొనుగోలుపై 15% వరకు క్యాష్ బ్యాక్ పొందే అవకాశం ఉంది.ఏప్రిల్ 27 ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకుఅపోలో ఫార్మసీ, ప్యాపిలి. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9154302328.

## మచిలీపట్నంలో ఉద్యోగినికి వేధింపులు -మహిళా కమిషన్ విచారణ

కృష్ణా జిల్లా, ఏప్రిల్ 24 పల్లె వెలుగు



మచిలీపట్నంలో మహిళా ఉద్యోగినిపై లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై ఏపీ మహిళా కమిషన్ జోక్యం చేసుకోవడంతో విషయం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఘటన మచిలీపట్నం కలెక్టరేట్ పరిధిలో చోటుచేసుకుంది. జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినిని అదే కార్యాలయంలో ఉన్న సీనియర్ అసిస్టెంట్ కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ మచిలీపట్నానికి చేరుకుని ప్రత్యక్షంగా విచారణ చేపట్టారు. ట్రెజరీ కార్యాలయానికి వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. కార్యాలయ సిబ్బందిని విచారించారు. లోకల్ కంప్లైంట్ కమిటీ సభ్యులతో కూడా రాయపాటి శైలజ మాట్లాడారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

రంగారెడ్డి రాజేంద్రనగర్ పల్లె వెలుగు ప్రతినిధి : ఏప్రిల్ 24

**డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మెను కాల్ ఆఫ్ చేయాలి**



సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ రాజేందర్ నగర్ ఆర్టీసీ డిపో: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతుగా రాజేంద్రనగర్ పట్టణంలో కార్మికులకు మద్దతు తెలియజేస్తూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వము పరిష్కరించకుండా కాలయాపనం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాటు ఆర్టీసీలను మోసం చేస్తుందని ఆర్టీసీ కార్మికులకు పోరాటం చేసే హక్కు లేకుండా సంఘాలను పెట్టుకునే స్వేచ్ఛ లేకుండా ఉక్కు పాదం మోపుతూ దుర్మార్గమైన పరిపాలన కొనసాగుతుందని ఎన్నో ప్రవగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఈరోజు ఆర్టీసీ కార్మికులు పెట్రోల్ పోసుకొని దహనమై కాలిపోతుంటే పట్టించుకోకుండా కాలయాపనం చేయడం దుర్మార్గం అని అన్నారు. ఆర్టీసీ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు తెలుగు రాష్ట్రాల్లో మనుగడ సాధించలేదని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 56 రోజుల సమ్మె ఆర్టీసీ కార్మికులు చేస్తే గాలికి వదిలేసి ఉక్కు పాదం మోపి ప్రయత్నం చేసిందని ఆ ప్రభుత్వానికి ఓడించి ఇంటికి పంపించారు ఆర్టీసీ కార్మికులు. అన్నారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని చెప్పి ప్రైవేటు వ్యక్తులకు ప్రైవేటు కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పటం సరైంది కాదని ఆయా రాష్ట్రాల్లో ఆర్టీసీ కార్పొరేషన్ కు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయాలని ప్రైవేట్ వ్యక్తులకు ఎలక్ట్రిక్ బస్సులు వెళితే ఉన్న ఆర్టీసీలో కార్మికులు ఉద్యోగుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు ఆర్టీసీ ఆస్తులపై కన్ను వేసి దాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని అది దుర్మార్గం అని ఆస్తులు కాపాడుకోవడం కోసం ఆర్టీసీ కార్పొరేషన్ను ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా కార్మికులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. 2021 25 ఇవ్వాల్సిన పిఆర్సి బకాయిలు వెంటనే విడుదల చేసి రిటైర్మెంట్ అయినటువంటి ఉద్యోగులకు బెనిఫిట్స్ సౌకర్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు దిన దినాన గండంగా భావించే పరిస్థితులు దాపరిచాయని ఆర్టీసీ ఆవరణలోకి వెళితే జైల్లోకి వెళ్లే పరిస్థితి లాగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 60000 మంది ఉన్న కార్మికులు 37వేలకు కుదించబడ్డారంటే ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న కార్మికుల పై పని భారం పెంచుతూ ఎనిమిది గంటల పనిని 10 గంటల పని దినంగా జరుపుకుంటూ ముందుకెళ్తున్న యజమాన్యం కార్మికుల పక్షాన ఆలోచించరాన్ని ప్రశ్నించారు. ఎంతటి విర్రవీగిన ప్రభుత్వాలు ప్రజా పోరాటాలకు తలకు తప్పదని రోజురోజు పోరాటం ఉధృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ కూర్చొని వారి యొక్క డిమాండ్ల పైన పరిష్కరించి చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిచో ప్రభుత్వం పైన తిరుగుబాటు తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్ జంగయ్య. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిసికే భాస్కర్. చుక్క మోహన్. కాలే రాజు. బచ్చలకూర స్వామి .రేఖ నాయక్. చింటూ. బి వెంకటయ్య. పాల్గొన్నారు.

# పందిపాడు ఇందిరమ్మ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం





**రూ. 30 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు అర్బన్ పరిధిలోని పందిపాడు ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 35వ వార్డులోని గోడల ఆంజనేయస్వామి దేవాలయం సమీపాన ఉన్న గవర్నమెంట్ బిల్డింగ్స్ వద్ద పందిపాడు లేఅవుట్ ఔదీవీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె భూమిపూజ నిర్వహించారు. అభివృద్ధే ధ్యేయం: సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన కాలనీలను ఇప్పుడు అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హాజరైన నేతలు: ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులు, 35వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన మరియు బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు తమ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 24




రైతులకు నమ్మక మైన అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అం దించాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ భవన సమావేశ మం దిరంలో విత్తనాల డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధు లతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి. రైతులకు నమ్మక మైన అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అం దించాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ భవన సమావేశ మం దిరంలో విత్తనాల డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధు లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రై తులు కల్తీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితుల్లో వారికి నాణ్యమైన వినియోగం వైపు మళ్లిం చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వరి సాగు మా త్ర టమే కాకుండా రైతులు లాభదాయకమైన వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజ న్‌లో విత్తనాల కొరత లేదన్నారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలను మాత్రమే డీలర్లు విక్రయించాలన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా వ్యవసాయ శాఖ తగిన చర్య లు తీసుకోవాలని తెలిపారు. పంటల సాగులో అవసరమైన మెలకువలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సురేఖ , అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ కుట్రలపై కాంగ్రెస్ విజయం

పల్లె వెలుగు ఏప్రిల్ 24

ఒక అబద్ధాన్ని పదేపదే చెప్తే అదే నిజమైపోతుందన్న గోబెల్స్ సిద్ధాంతాన్ని బీజేపీ వందశాతం ఒంటబట్టించుకున్నది. మహిళా రిజర్వేషన్ విషయంలో బీజేపీ పనిగట్టుకుని చేస్తున్న అబద్ధపు ప్రచారమే...ఒక అబద్ధాన్ని పదేపదే చెప్తే అదే నిజమైపోతుందన్న గోబెల్స్ సిద్ధాంతాన్ని బీజేపీ వందశాతం ఒంటబట్టించుకున్నది. మహిళా రిజర్వేషన్ విషయంలో బీజేపీ పనిగట్టుకుని చేస్తున్న అబద్ధపు ప్రచారమే దీనికి ఋజువు. ప్రజలను అయోమయంలో ముంచి రాజకీయ పబ్బం గడుపుకోవాలన్నది బీజేపీ తాపత్రయం. దేశవ్యాప్తంగా బీజేపీ గ్రాఫ్ పడిపోతున్నదని 2023 లోక్‌సభ ఎన్నికలు నిరూపించాయి. ఈ పరిస్థితిని బీజేపీ సైతం గుర్తించింది. అందుకే 2029 లోక్‌సభ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నది. అందులో భాగంగానే మహిళా రిజర్వేషన్ అనే సెంటిమెంట్‌ను వాడుకోవాలని చూస్తున్నది. మహిళల పట్ల బీజేపీకి నిజాయితీ ఏ పాటిదో ఒక గోద్రా, ఒక మణిపూర్ మారణహోమాల్ని గమనిస్తే తేలిపోతుంది. ఉన్నావ్, హత్రాస్ ఘటనలను గుర్తుచేసుకుంటే అర్థమవుతుంది. మనుధర్మశాస్త్రాన్ని నూరిపోసే ఆరెస్సెస్ ఐడియాలజీని అమలు చేస్తూ, మహిళల అభివృద్ధి గురించి బీజేపీ మాట్లాడటమంటే.. దెయ్యాలు వేదాలు వల్లించడమే. ఆ పార్టీ ఉనికిలోకి వచ్చిన 46 ఏండ్లలో ఒక్క మహిళనైనా పార్టీకి ప్రెసిడెంట్‌ను చేయలేకపోయింది. పార్లమెంటరీ బోర్డులో పదిమంది ఉంటే మొక్కుబడిగా ఒక్క మహిళకే స్థానం ఇచ్చింది. నిర్ణయాలు తీసుకునే నాయకత్వ బాధ్యతల్లో మహిళలను పూర్తిగా విస్మరించింది. మహిళా రిజర్వేషన్ అంశాన్ని నియోజకవర్గాల డీలిమిటేషన్‌తో ముడిపెట్టి ఈ మొత్తం వివాదానికి కారణమైందే బీజేపీ. నిజంగానే చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధే ఉంటే డీలిమిటేషన్‌తో లింకు పెట్టేదే కాదు. ఒకవైపు డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలతో పాటు పలు చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని అనేక పార్టీలు అసంతృప్తితో ఉన్న సంగతి బీజేపీకి తెలియందేమీ కాదు. అయినా ఉద్దేశపూర్వకంగానే మహిళా రిజర్వేషన్‌ను, డీలిమిటేషన్‌ను కలగలిపి రాజ్యాంగ సవరణ పేరుతో కొత్త డ్రామా ఆడింది. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమని తెలిసినా, అంతటి బలం లేదని దానికి అర్థమైనా, ఈ బిల్లును ఎందుకు పెట్టింది? మహిళా రిజర్వేషన్‌ను విపక్షాలే అడ్డుకున్నాయని కార్నర్ చేయడానికే ఈ కథ నడిపించిందని స్పష్టంగా అర్థమవుతున్నది. డీలిమిటేషన్‌తో ముడిపెట్టకుండా ఇప్పుడున్న 543 సీట్లలోనే 33శాతం మహిళలకు రిజర్వు చేయడానికి విడిగా బిల్లు పెడితే సంపూర్ణంగా మద్దతు ఇస్తామని, ఇప్పటికిప్పుడు ఆమోదం తెలుపుతామని కాంగ్రెస్ సహా 'ఇండియా' కూటమి పార్టీలన్నీ కుండబద్దలు కొట్టినట్లు చెప్పాయి. కానీ రాజకీయమే తప్ప మహిళలకు సీట్లు ఇవ్వాలన్న సదుద్దేశం ఏ కోశానా బీజేపీకి లేదు. నిజానికి 2023లో మహిళా బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలన్నీ మద్దతు పలికాయి. మహిళలకు అవకాశాలు ఇవ్వాలని బీజేపీ అనుకుంటే ఆ బిల్లులో '2026 తర్వాత జరిగే సెన్సస్', 'డీలిమిటేషన్' అంటూ ఎందుకు షరతులు పెట్టినట్టు? ఇప్పుడు హడావిడిగా 2029 ఎన్నికల నుంచే అమలు చేయాలని రాత్రికి రాత్రి ఎందుకు నిర్ణయం తీసుకున్నట్టు? కేవలం తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల ఓట్లు దండుకోడానికే ఈ కుట్ర అంతా. ఇప్పుడున్న సీట్లలో మహిళలకు 33శాతం ఇవ్వడానికి మనసు రాని బీజేపీ.. సీట్లు పెంచిన తర్వాతనే ఇవ్వాలనుకోవడం ఆ పార్టీ వంచనకు నిదర్శనం. సీట్ల సంఖ్యను పెంచకపోతే మహిళలకు ఇవ్వలేరా? పురుషుల సీట్లను మహిళలకు త్యాగం చేయాలన్న ఆలోచన మాత్రం ఆ పార్టీకి లేదు. సీట్లు పెంచిన తర్వాతే అనే షరతు పెట్టడం వెనుకనే మహిళాభివృద్ధి పట్ల ఆ పార్టీకి ఏ పాటి శ్రద్ధ ఉన్నదో అర్థమవుతున్నది. కాంగ్రెస్ సహా విపక్షాలు ఓడించింది మహిళా రిజర్వేషన్ బిల్లును కాదు డీలిమిటేషన్ బిల్లును, దానికి అవసరమైన సవరణలు చేసే 131వ రాజ్యాంగ సవరణ బిల్లును. కానీ మహిళా రిజర్వేషన్ బిల్లునే అంటూ బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయి. గతంలో మూడు సాగుచట్టాలు రైతుల సంక్షేమం, బాగు కోసమేనంటూ మోదీ నమ్మబలికారు. రైతాంగం నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో ఉపసంహరించుకోక తప్పలేదు. టీవీల ద్వారా మొదటిసారి క్షమాపణ చెప్పారు. ఇప్పుడు మోదీ కుట్రను పసిగట్టిన



రాహుల్‌గాంధీ.. విపక్షాలను ఏకం చేసి పెను ప్రమాదాన్ని నివారించారు. కేంద్రం అనుకుంటున్న ప్రస్తుత విధానంలో డీలిమిటేషన్ ద్వారా చిన్న రాష్ట్రాలకు, దక్షిణాదికి జరిగే నష్టాన్ని, అన్యాయాన్ని గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఏడాది మార్చిలో చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలోనే స్పష్టత ఇచ్చారు. గతంలో ఇందిరాగాంధీ, వాజపేయి అనుసరించిన విధానాన్నే ఇప్పుడు కూడా అమలు చేయాలన్నారు. రాబోయే పాతికేళ్ళ వరకు లోక్‌సభ సీట్ల సంఖ్య పెంచవద్దని దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకగ్రీవ తీర్మానం చేశాయి. కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించవద్దని కేంద్రానికి స్పష్టం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలను ఒక్క తాటి మీదకు తేవడంలో రేవంత్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. విపక్షాలన్నింటినీ ఏకం చేసి, మోదీ కుట్రను లోక్‌సభ వేదికగా ఓటింగ్ రూపంలో పటాపంచలు చేసి రాహుల్‌గాంధీ విజన్ ఉన్న నేతగా గుర్తింపు పొందారు. బీజేపీ కాళ్ళకింద నేల కదులుతున్నది. పుష్కరకాలంగా నిరంకుశ విధానాలతో పాలన సాగించిన మోదీ, బీజేపీ కుట్రలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. ఇంతకాలం మతపరంగా ప్రజల మధ్య చీలిక సృష్టించిన బీజేపీ, ఇప్పుడు దేశ ఉత్తరదక్షిణ భాగాల మధ్య విభజన రేఖ ఏర్పరిచేందుకు డీలిమిటేషన్‌ను ఎంచుకున్నది. దక్షిణాది రాష్ట్రాలు, ప్రజలు ఎంతమాత్రం బానిస స్వభావంతో బతకడానికి సిద్ధంగా లేరు. ఇప్పటికైనా బీజేపీ దాని కుట్రబుద్ధిని మార్చుకుని నిజాయితీతో వ్యవహరించాలి. విడిగా బిల్లు పెడితే సంపూర్ణంగా మద్దతు ఇస్తామని, ఇప్పటికిప్పుడు ఆమోదం తెలుపుతామని కాంగ్రెస్ సహా 'ఇండియా' కూటమి పార్టీలన్నీ కుండబద్దలు కొట్టినట్లు చెప్పాయి. కానీ రాజకీయమే తప్ప మహిళలకు సీట్లు ఇవ్వాలన్న సదుద్దేశం ఏ కోశానా బీజేపీకి లేదు. నిజానికి 2023లో మహిళా బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలన్నీ మద్దతు పలికాయి. మహిళలకు అవకాశాలు ఇవ్వాలని బీజేపీ అనుకుంటే ఆ బిల్లులో '2026 తర్వాత జరిగే సెన్సస్', 'డీలిమిటేషన్' అంటూ ఎందుకు షరతులు పెట్టినట్టు? ఇప్పుడు హడావిడిగా 2029 ఎన్నికల నుంచే అమలు చేయాలని రాత్రికి రాత్రి ఎందుకు నిర్ణయం తీసుకున్నట్టు? కేవలం తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల ఓట్లు దండుకోడానికే ఈ కుట్ర అంతా. ఇప్పుడున్న సీట్లలో మహిళలకు 33శాతం ఇవ్వడానికి మనసు రాని బీజేపీ.. సీట్లు పెంచిన తర్వాతనే ఇవ్వాలనుకోవడం ఆ పార్టీ వంచనకు నిదర్శనం. సీట్ల సంఖ్యను పెంచకపోతే మహిళలకు ఇవ్వలేరా? పురుషుల సీట్లను మహిళలకు త్యాగం చేయాలన్న ఆలోచన మాత్రం ఆ పార్టీకి లేదు. సీట్లు పెంచిన తర్వాతే అనే షరతు పెట్టడం వెనుకనే మహిళాభివృద్ధి పట్ల ఆ పార్టీకి ఏ పాటి శ్రద్ధ ఉన్నదో అర్థమవుతున్నది. కాంగ్రెస్ సహా విపక్షాలు ఓడించింది మహిళా రిజర్వేషన్ బిల్లును కాదు డీలిమిటేషన్ బిల్లును, దానికి అవసరమైన సవరణలు చేసే 131వ రాజ్యాంగ సవరణ బిల్లును. కానీ మహిళా రిజర్వేషన్ బిల్లునే అంటూ బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయి. గతంలో మూడు సాగుచట్టాలు రైతుల సంక్షేమం, బాగు కోసమేనంటూ మోదీ నమ్మబలికారు. రైతాంగం నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో ఉపసంహరించుకోక తప్పలేదు. టీవీల ద్వారా మొదటిసారి క్షమాపణ చెప్పారు. ఇప్పుడు మోదీ కుట్రను పసిగట్టిన రాహుల్‌గాంధీ.. విపక్షాలను ఏకం చేసి పెను ప్రమాదాన్ని నివారించారు. కేంద్రం అనుకుంటున్న ప్రస్తుత విధానంలో డీలిమిటేషన్ ద్వారా చిన్న రాష్ట్రాలకు, దక్షిణాదికి జరిగే నష్టాన్ని, అన్యాయాన్ని గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఏడాది మార్చిలో చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలోనే స్పష్టత ఇచ్చారు. గతంలో ఇందిరాగాంధీ, వాజపేయి అనుసరించిన విధానాన్నే ఇప్పుడు కూడా అమలు చేయాలన్నారు. రాబోయే పాతికేళ్ళ వరకు లోక్‌సభ సీట్ల సంఖ్య పెంచవద్దని దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకగ్రీవ తీర్మానం చేశాయి. కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించవద్దని కేంద్రానికి స్పష్టం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలను ఒక్క తాటి మీదకు తేవడంలో రేవంత్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. విపక్షాలన్నింటినీ ఏకం చేసి, మోదీ కుట్రను లోక్‌సభ వేదికగా ఓటింగ్ రూపంలో పటాపంచలు చేసి రాహుల్‌గాంధీ విజన్ ఉన్న నేతగా గుర్తింపు పొందారు. బీజేపీ కాళ్ళకింద నేల కదులుతున్నది. పుష్కరకాలంగా నిరంకుశ విధానాలతో పాలన సాగించిన మోదీ, బీజేపీ కుట్రలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. ఇంతకాలం మతపరంగా ప్రజల మధ్య చీలిక సృష్టించిన బీజేపీ, ఇప్పుడు దేశ ఉత్తరదక్షిణ భాగాల మధ్య విభజన రేఖ ఏర్పరిచేందుకు డీలిమిటేషన్‌ను ఎంచుకున్నది. దక్షిణాది రాష్ట్రాలు, ప్రజలు ఎంతమాత్రం బానిస స్వభావంతో బతకడానికి సిద్ధంగా లేరు. ఇప్పటికైనా బీజేపీ దాని కుట్రబుద్ధిని మార్చుకుని నిజాయితీతో వ్యవహరించాలి. విడిగా బిల్లు పెడితే సంపూర్ణంగా మద్దతు ఇస్తామని, ఇప్పటికిప్పుడు ఆమోదం తెలుపుతామని కాంగ్రెస్ సహా 'ఇండియా' కూటమి పార్టీలన్నీ కుండబద్దలు కొట్టినట్లు చెప్పాయి. కానీ రాజకీయమే తప్ప మహిళలకు సీట్లు ఇవ్వాలన్న సదుద్దేశం ఏ కోశానా బీజేపీకి లేదు. నిజానికి 2023లో మహిళా బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలన్నీ మద్దతు పలికాయి. మహిళలకు అవకాశాలు ఇవ్వాలని బీజేపీ అనుకుంటే ఆ బిల్లులో '2026 తర్వాత జరిగే సెన్సస్', 'డీలిమిటేషన్' అంటూ ఎందుకు షరతులు పెట్టినట్టు? ఇప్పుడు హడావిడిగా 2029 ఎన్నికల నుంచే అమలు చేయాలని రాత్రికి రాత్రి ఎందుకు నిర్ణయం తీసుకున్నట్టు? కేవలం తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల ఓట్లు దండుకోడానికే ఈ కుట్ర అంతా. ఇప్పుడున్న సీట్లలో మహిళలకు 33శాతం ఇవ్వడానికి మనసు రాని బీజేపీ.. సీట్లు పెంచిన తర్వాతనే ఇవ్వాలనుకోవడం ఆ పార్టీ వంచనకు నిదర్శనం. సీట్ల సంఖ్యను పెంచకపోతే మహిళలకు ఇవ్వలేరా? పురుషుల సీట్లను మహిళలకు త్యాగం చేయాలన్న ఆలోచన మాత్రం ఆ పార్టీకి లేదు. సీట్లు పెంచిన తర్వాతే అనే షరతు పెట్టడం వెనుకనే మహిళాభివృద్ధి పట్ల ఆ పార్టీకి ఏ పాటి శ్రద్ధ ఉన్నదో అర్థమవుతున్నది. కాంగ్రెస్ సహా విపక్షాలు ఓడించింది మహిళా రిజర్వేషన్ బిల్లును కాదు డీలిమిటేషన్ బిల్లును, దానికి అవసరమైన సవరణలు చేసే 131వ రాజ్యాంగ సవరణ బిల్లును. కానీ మహిళా రిజర్వేషన్ బిల్లునే అంటూ బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయి. గతంలో మూడు సాగుచట్టాలు రైతుల సంక్షేమం, బాగు కోసమేనంటూ మోదీ నమ్మబలికారు. రైతాంగం నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో ఉపసంహరించుకోక తప్పలేదు. టీవీల ద్వారా మొదటిసారి క్షమాపణ చెప్పారు. ఇప్పుడు మోదీ కుట్రను పసిగట్టిన రాహుల్‌గాంధీ.. విపక్షాలను ఏకం చేసి పెను ప్రమాదాన్ని నివారించారు. కేంద్రం అనుకుంటున్న ప్రస్తుత విధానంలో డీలిమిటేషన్ ద్వారా చిన్న రాష్ట్రాలకు, దక్షిణాదికి జరిగే నష్టాన్ని, అన్యాయాన్ని గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఏడాది మార్చిలో చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలోనే స్పష్టత ఇచ్చారు. గతంలో ఇందిరాగాంధీ, వాజపేయి అనుసరించిన విధానాన్నే ఇప్పుడు కూడా అమలు చేయాలన్నారు. రాబోయే పాతికేళ్ళ వరకు లోక్‌సభ సీట్ల సంఖ్య పెంచవద్దని దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకగ్రీవ తీర్మానం చేశాయి. కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించవద్దని కేంద్రానికి స్పష్టం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలను ఒక్క తాటి మీదకు తేవడంలో రేవంత్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. విపక్షాలన్నింటినీ ఏకం చేసి, మోదీ కుట్రను లోక్‌సభ వేదికగా ఓటింగ్ రూపంలో పటాపంచలు చేసి రాహుల్‌గాంధీ విజన్ ఉన్న నేతగా గుర్తింపు పొందారు. బీజేపీ కాళ్ళకింద నేల కదులుతున్నది. పుష్కరకాలంగా నిరంకుశ విధానాలతో పాలన సాగించిన మోదీ, బీజేపీ కుట్రలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. ఇంతకాలం మతపరంగా ప్రజల మధ్య చీలిక సృష్టించిన బీజేపీ, ఇప్పుడు దేశ ఉత్తరదక్షిణ భాగాల మధ్య విభజన రేఖ ఏర్పరిచేందుకు డీలిమిటేషన్‌ను ఎంచుకున్నది. దక్షిణాది రాష్ట్రాలు, ప్రజలు ఎంతమాత్రం బానిస స్వభావంతో బతకడానికి సిద్ధంగా లేరు. ఇప్పటికైనా బీజేపీ దాని కుట్రబుద్ధిని మార్చుకుని నిజాయితీతో వ్యవహరించాలి. చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలోనే స్పష్టత ఇచ్చారు. గతంలో ఇందిరాగాంధీ, వాజపేయి అనుసరించిన విధానాన్నే ఇప్పుడు కూడా అమలు చేయాలన్నారు.

## కల్లూరులో రూ. 60 లక్షలతో సిసి డ్రైన్ పనులకు భూమి పూజ

పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మరియు ప్రముఖులు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు మండలం 41వ వార్డు పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం (ఏప్రిల్ 24న) స్థానిక ఎబినేజర్ చర్చి లైన్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద రూ. 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి డ్రైన్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథుల సందడి: ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ వారితో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జి కె. జనార్ధన్ ఆచారి, 41వ వార్డు ఇన్‌చార్జి నాగేశ్వరరావు, 37వ వార్డు ఇన్‌చార్జి సుతారు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## గర్భాన్ని కొనసాగించాలని ఏ కోర్టూ బలవంతం చేయలేదు



న్యూఢిల్లీ : పల్లె వెలుగు ఏప్రిల్ 24

ఏ న్యాయస్థానం కూడా ఇష్టం లేకుండా గర్భాన్ని కొనసాగించాలని మహిళను, అందునా ఒక బాలికను బలవంతం చేయలేదని పేర్కొన్న సుప్రీం కోర్టు ఏడు నెలల తన గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవడానికి 15 ఏండ్ల బాలికకు అనుమతి ఇస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. మైనర్ అబార్షన్‌పై సుప్రీం తీర్పు ఏ న్యాయస్థానం కూడా ఇష్టం లేకుండా గర్భాన్ని కొనసాగించాలని మహిళను, అందునా ఒక బాలికను బలవంతం చేయలేదని పేర్కొన్న సుప్రీం కోర్టు ఏడు నెలల తన గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవడానికి 15 ఏండ్ల బాలికకు అనుమతి ఇస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. జన్మించబోయే బిడ్డ ఎంపిక కంటే.. గర్భం దాల్చిన బాలికకే ప్రాధాన్యత ఉంటుందని, అటువంటి గర్భాన్ని కొనసాగించడం వల్ల మైనర్ మానసిక ఆరోగ్యం, విద్యావకాశాలు, సామాజిక హోదా, వివాహంపై దుష్ప్రభావాలు పడే అవకాశం ఉందని జస్టిస్‌లు బీవీ నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. మహిళ పునరుత్పత్తి స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సమయంలో.. ఇష్టంలేని గర్భాన్ని మోస్తున్న మహిళను దానిని కొనసాగించాలని బలవంతం చేస్తే అది రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని తెలిపింది. ఈ కేసులో మైనర్ అవాంఛితంగా వచ్చిన గర్భాన్ని కొనసాగించాలని అనుకోవడం లేదని, ఈ విషయం ఆమె రెండుసార్లు ఆత్మహత్యా యత్నాల ద్వారా వెల్లడైందని ధర్మాసనం పేర్కొన్నది.

## చెవిరెడ్డి నివాసంలో ముగిసిన ఈడీ సోదాలు

### -కీలక డాక్యుమెంట్లు స్వాధీనం



**తిరుపతి, ఏప్రిల్ 24 పల్లె వెలుగు**

తిరుపతిలో ఈడీ సోదాలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. తిరుపతి పరిధిలోని తుమ్మలగుంటలో ఉన్న వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. తిరుపతిలో ఈడీ సోదాలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. తిరుపతి పరిధిలోని తుమ్మలగుంటలో ఉన్న వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసంలో ఈరోజు(శుక్రవారం)ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీలు కొన్ని గంటల పాటు కొనసాగాయి. ఈడీ అధికారులు ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటి వద్దే ఉండి సోదాలు నిర్వహించారు. మొత్తం ఎనిమిది మంది ఈడీ అధికారులు, ఆరుగురు గన్‌మెన్లతో కూడిన బృందం ఈ సోదాల్లో పాల్గొన్నట్లు సమాచారం. మధ్యాహ్నం సమయంలో బెంగళూరు నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు, వైసీపీ చంద్రగిరి ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తుమ్మలగుంట నివాసానికి చేరుకున్నారు. కీలక పత్రాలు స్వాధీనం.. మోహిత్ రెడ్డి చేరుకున్న తర్వాత సుమారు 8 గంటల పాటు ఈడీ అధికారులు సోదాలు కొనసాగించారు. ఈ సమయంలో పలు కీలక పత్రాలను పరిశీలించారు. దాదాపు 60 పేజీల నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. మోహిత్ రెడ్డి ఏమన్నారంటే.. ఈడీ సోదాలు ముగిసిన అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈడీ అధికారులు అడిగిన అన్ని రికార్డులు, డాక్యుమెంట్లు అందజేశానని తెలిపారు. ఎన్నికల సమయంలో ఒక్క మద్యం బాటిల్ కూడా పంపిణీ చేయలేదని స్పష్టం చేశారు. లిక్కర్ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. 'న్యాయం మా వైపే ఉంది, నిర్దోషిగా బయటపడతాం' అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈడీ సంస్థపై పూర్తి నమ్మకం ఉందని, న్యాయవ్యవస్థపై కూడా విశ్వాసం ఉందని మోహిత్ రెడ్డి తెలిపారు. కేసు ప్రాధాన్యం.. ఈ సోదాలు లిక్కర్ కేసుతో సంబంధం ఉన్నాయని ప్రచారం జరుగుతుండటంతో, రాజకీయంగా ఇది కీలక పరిణామంగా మారింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసంలో జరిగిన ఈడీ సోదాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారి తీశాయి. స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఈడీ దర్యాప్తు ఆధారంగా రాబోయే రోజుల్లో ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలి



**కన్నెపల్లి, ఏప్రిల్ 24 పల్లె వెలుగు**

గ్రామాల్లో ప్రతి రోజు పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సాలిగాం గ్రామంలో పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు మురుగుకాలువలు, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు అందజేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం పనులకు హాజరు కావాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరై ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మొదటిసారిగా పంచాయతీకి వచ్చిన అదనపు కలెక్టర్ చంద్రయ్యను, డీపీవో వెంకటేశ్వర్‌రావును సర్పంచు ప్రభాకర్, వార్డు సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో రమ్య, ఏపీవో శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో కానరాని ఈడబ్ల్యూఎస్

**పల్లె వెలుగు ఏప్రిల్ 24**

